

ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

పెరవలిపాలెం(వేమూరు): పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. మండలంలోని పెరవలిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. గ్రామంలోని సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇందుకు సచివాలయానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. కొన్ని రోడ్లు కూడా వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచి విష్ణు మొలకల మైథిలీ రాణి, ఎంపీపీ యల్లమాటి మోహన్, ఉప అధ్యక్షురాలు దాసరి శివపార్వతి, పార్టీ మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, వి. వెంకట రెడ్డియ్య, గాజుల భాను ప్రకాశ్, లంక శ్రీనివాసరావు, గాజుల కృష్ణయ్య, గోలి వెంకటేశ్వర్లు, బండారు నాంచరయ్య, ఊస వీరబాబు, చవ్వాకుల గోపీ, కంచి వెంకట సాంబశివరావు, కంచి వీరబాబు, గాజుల చిన భాను, చుండూరు ఎంపీపీ జాలాది రూబేను, చిలకా బాబూరావు, పెరవలి శ్యామ్‌బాబు, కాంతరావు, జేమ్స్ పాల్గొన్నారు.



పెరవలిపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున